క్లుప్తంగా

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఆరోగ్య భద్రత



కంటి రోగులకు కళ్లజోళ్లు అందజేస్తున్న పాటిపల్లి సర్పంచ్ కృష్ణవేణి

మునగపాక : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతీ ఒక్కరికీ మేలు జరుగుతుందని పాటిపల్లి సర్పంచ్ ఆడారి కృష్ణవేణి పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇటీవల నిర్వహించిన శిబిరంలో భాగంగా కంటి పరీక్షలు చేసుకున్న రోగులకు శుక్రవారం కళ్లజోళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఆరోగ్య భద్రత కలుగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ నేత ఆడారి త్రిమూర్తులు, వైద్య సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

మాక్ పోలింగ్‌పై అవగాహన



మునగపాక హైస్కూల్లోని పోలింగ్ కేంద్రంలో మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

మునగపాక : మునగపాక జిల్లా పరిషత్ హైస్కూల్లోని పోలింగ్ కేంద్రంలో అధికారులు శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి ఓటు వేసే విధానంతో పాటు మనం వేసే ఓటు అదే గుర్తుపై పడుతుందా లేదా పరిశీలించేలా చర్యలు చేపట్టారు. పలు పోలింగ్ కేంద్రాల్లో వీవీ ప్యాట్, అలాగే ఈవీఎం మిషన్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ కిషోర్, రీ-సర్వే డీటీ పడాల్ పాల్గొన్నారు.

హెచ్‌ఐవీ నియంత్రణపై అవగాహన



హెచ్‌ఐవీ సోకకుండా అవగాహన కల్పిస్తున్న లింక్ వర్కర్స్ ప్రతినిధులు

పాయకరావుపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ సహకారంతో భద్రం ఫౌండేషన్ వెల్ఫేర్ సొసైటీ కళాకారులు గుంటపల్లి, పీఎల్‌పురం గ్రామాల్లో కళా జాతర నిర్వహించారు. హెచ్‌ఐవీ సోకిన తల్లి నుండి బిడ్డకు వ్యాధి సోకే అవకాశం వుందని అన్నారు. హెచ్‌ఐవీ సోకకుండా ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి సోని, చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ ప్రతినిధి నర్సింగరావు, ఏఎన్‌ఎంలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్లకు సత్కారం



వలంటీర్లను సన్మానిస్తున్న సర్పంచ్ తదితరులు

రాంబిల్లి : మామిడివాడలో శుక్రవారం గ్రామ వలంటీర్లను ఘనంగా సన్మానించారు. వలంటీర్ల సేవలు అభినందనీయమని సర్పంచ్ ఎం.అప్పలనర్స, వైఎస్సార్‌సీపీ నాయకులు నె సత్యనారాయణ, శానాపతి సన్యాసిరావు అన్నారు. సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం మేరకు వలంటీర్లు పనిచేస్తున్నారని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కె.మోహనరావు, సచివాలయ కన్వీనర్ ఎం. రాఘవేంద్ర, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

26న జాబ్ మేళా

సబ్బవరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 26న జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ బి.శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో జాబ్ మేళాకు 27 ఏళ్ల లోపు వయస్సు ఉండి ఎంఎస్సీ కెమిస్ట్రీ, బీఎస్సీ కెమిస్ట్రీ 2020-21, 2021-22, 2022-23 విద్యా సంవత్సరంలో డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువకులు సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలన్నారు.

గొల్ల బాబూరావుకు ఘన స్వాగతం

- ఎయిర్‌పోర్టుకు తరలివెళ్లిన నియోజకవర్గ నేతలు



నక్కపల్లి నుంచి తరలివెళ్తున్న నాయకులు



పాయకరావుపేట నుంచి విశాఖపట్నం బయలుదేరిన నాయకులు

నక్కపల్లి: రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికై తొలిసారిగా విశాఖపట్నం వచ్చిన పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. విశాఖ విమానాశ్రయానికి నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, బాబూరావు అభిమానులు ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేసుకుని తరలి వెళ్లారు. విమానాశ్రయంలో బాబూరావుకు ఘనంగా స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. బాబూరావుకు స్వాగతం పలికేందుకు వెళ్లిన వారిలో నియోజకవర్గ సమన్వయకర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, డీసీసీబీ చైర్మన్ కోలా గురువులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు నియోజకవర్గ పరిశీలకులు గురుమూర్తిరెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు కె.వి.బాబా, పాయకరావుపేట పట్టణ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, జెడ్పీటీసీ సభ్యుడు లంక సూరిబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు రాజేష్‌ఖన్నా, ఫిషరీస్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, సోషల్‌మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ, శ్రీదేవి, నక్కపల్లి మండలం నుంచి విశాఖ డెయిరీ డైరెక్టర్ రెడ్డిరామకృష్ణ, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, ఎంపీటీసీలు లొడగల చంద్రరావు, బచ్చలరాజు, సర్పంచ్‌లు నాగ అప్పలరాజు, ముసలయ్య, కిల్లాడ కృష్ణ, అల్లురమణ, కర్రిశ్రీను, జి.నర్సింహమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు తాతబాబు, జేసీఎస్ జిల్లా కన్వీనర్ సూరాకాసుల గోవిందు, సింహాచలం దేవస్థానం సభ్యురాలు శేషారత్నం, సీనియర్ నాయకులు గొర్లబాబూరావు, ఈశ్వరరావు, పాండు, ఎస్.రాయవరం మండలం నుంచి ఆప్కాబ్ వైస్‌చైర్మన్ మాతా గురునాథరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి చంటి, శ్రీపతిరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు అంజి, నాయకులు పోలిశెట్టి ఈశ్వరరావు, మల్లేలోవరాజు, నూకినాయుడు, రాముర

ాజు, తదితరులు ఉన్నారు.

పాయకరావుపేట : స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావు రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా విశాఖపట్నం విచ్చేస్తున్న సందర్భంగా విశాఖపట్నం విమానాశ్రయంలో నాయకులు స్వాగతం పలికారు. ఉమ్మడి జిల్లాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో పాయకరావుపేట మండలం నుంచి నాయకులు విశాఖ వెళ్లి గొల్ల బాబూరావుకు పూలమాల వేసి, ఘనస్వాగతం పలికారు. పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, జెడ్పీటీసీ సూరిబాబు, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు సాయిబాబా, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, పీఏసీఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా, పాయకరావుపేట ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరం, సోషల్ మీడియా కన్వీనర్ రామకృష్ణ, పార్టీ శ్రేణులు బయలుదేరి వెళ్లారు.

నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- డిప్యూటీ డీఈవో అప్పారావు



విద్యార్థులతో కలసి పాఠశాలలో భోజనం చేస్తున్న అప్పారావు

నక్కపల్లి : ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యమని దీనికనుగుణంగా ఉపాధ్యాయులు ఫలితాలు సాధించాల్సి ఉంటుందని జిల్లా ఉప విద్యాశాఖాధికారి అప్పారావు అన్నారు. శుక్రవారం ఆయన జానకయ్యపేట ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. సిలబస్ పూర్తయిందా లేదా, రివిజన్ ప్రారంభించారా లేదా, ఎలా చదువుతున్నారు. స్టడీ అవర్స్ ఏ సమయంలో నిర్వహిస్తున్నారు, విద్యార్థుల సందేహాలను ఉపాధ్యాయులు నివృత్తి చేస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నాపత్రం నమూనా ఎలా ఉంటుందో పిల్లల్ని అడిగి సమాధానం రాబట్టారు. పబ్లిక్ పరీక్షలకు ఇంకా 24 రోజులు మాత్రమే గడువు ఉందని, మంచి ఫలితాలు సాధించడానికి కష్టపడి చదవాలన్నారు. ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. స్టడీ అవర్స్‌లో సబ్జెక్ట్ ఉపాధ్యాయులు విద్యార్థుల సందేహాలను కచ్చితంగా నివృత్తి చేస్తూ తర్ఫీదు ఇవ్వాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. జగనన్న గోరు ముద్ద పథకం కింద మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆరు నుంచి ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యలను పరిశీలించారు. ఉపాధ్యాయుల టీచింగ్ నోట్స్‌ను పాఠ్య ప్రణాళికలు పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవో కుంచం నరేష్ , హెచ్‌ఎం త్రినాథరావు, సీఆర్‌పీ డి.అప్పారావు, దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలి

- అభ్యర్థుల విజయానికి సమష్టిగా పనిచేయాలి
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్



వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌ను సత్కరిస్తున్న జిల్లా యువజన విభాగం కార్యవర్గ సభ్యులు

మునగపాక : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ కోరారు. శుక్రవారం మునగపాకలోని బొడ్డేడ క్యాంపు కార్యాలయంలో అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం కార్యవర్గ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన విభాగంలో స్థానం దక్కించుకోవడం ద్వారా మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలంటే యువజన విభాగం పాత్ర కీలకమైందన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావడం తథ్యమన్నారు. ప్రజలను ఎన్నికలకు సిద్ధం చేయాలన్నారు. మనం చేసిన మంచిని ప్రజలకు వివరించి పార్టీ అభ్యర్థుల విజయం కోసం శ్రమించాలన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే శ్రీరామరక్షగా పేర్కొన్నారు. అనకాపల్లి వైఎస్సార్‌సీపీ యువజన విభాగం కష్టపడి పనిచేసి రాష్ట్రంలోనే ఆదర్శం కావాలన్నారు. జిల్లాలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలన్నారు. పదవులకు వన్నె తీసుకురావాలన్నారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరాలశెట్టి సూర్యనారాయణ, కన్నూరు నాయుడు, ప్రధాన కార్యదర్శి పిన్నమరాజు రవీంద్రరాజు, కార్యదర్శి చామంతుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సిద్ధం సభకు ఏర్పాట్ల పరిశీలన



అడ్డురోడ్డులో స్థలపరిశీలన చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఎస్.రాయవరం : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న సిద్ధం సభలతో ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. ఈ నెల 26 పాయకరావుపేట నియోజకవర్గంలో అడ్డురోడ్డు తిమ్మాపురంలో సిద్ధం సభ నిర్వహణకు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి సమక్షంలో నిర్వహించే సభ విజయవంతం అయ్యేలా కార్యకర్తలు అందరూ సహకరించాలన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ బలమైన పార్టీగా ఉందన్నారు. తొలిసారిగా నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సభకు ప్రతి ఒక్కరూ హాజరై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్.రాయవరం, పాయకరావుపేట నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు బొలిశెట్టి గోవిందరావు, చిక్కాల రామారావు, మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, అనకాపల్లి జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, జిల్లా ప్రచారకమిటీ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, సర్పంచ్‌లు కర్రి సత్యనారాయణ,దూళి శ్రీనుబాబు,వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీపతిరాజు, లొడగల చంద్రరావు, గొంతిన సత్యనారాయణ, గుర్రం నానాజీ, వమ్మవరం ఎంపీటీసీ బాలం సూరిబాబు పాల్గొన్నారు.

66 మద్యం సీసాల పట్టివేత



స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో ఎస్‌ఐ ప్రసాదరావు

మునగపాక : మల్లవరంలో మద్యం సీసాలు నిల్వ చేసిన మహిళను ఎస్‌ఐ పి.ప్రసాదరావు శుక్రవారం అదుపులోనికి తీసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. మల్లవరం పంచాయతీ పరిధిలో మహిళ అనధికారికంగా మద్యం విక్రయిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు ఎస్‌ఐ ప్రసాదరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో 66 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత మహిళను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

ఉపాధ్యాయినికి సత్కారం



ఉపాధ్యాయురాలు సుధాలక్ష్మిని సత్కరిస్తున్న పీఆర్‌టీయు సంఘ ఉపాధ్యాయులు

ఎస్.రాయవరం : గుడివాడ ఉన్నత పాఠశాల నుంచి ఇటీవల రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వై.ఎస్. సుధాలక్ష్మిని మండల పీఆర్‌టీయు ఉపాధ్యాయ సంఘ నాయకులు శుక్రవారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. చైల్డ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్‌లో ఉపాధ్యాయిని వై.ఎస్.సుధాలక్ష్మి, విద్యార్థి ఎస్.రాఘవేంద్ర కలిసి ఇన్‌స్పైర్ మనక్‌లో ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయు సంఘ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. పీఆర్‌టీయు మండల శాఖ అధ్యక్షుడు భద్రరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, సమన్వయకర్త సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు మంచి నీటి సరఫరాకు అంతరాయం

యలమంచిలి : యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో శనివారం మంచి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. యలమంచిలి పట్టణానికి ప్రధాన మంచినీటి వనరులైన సోముదేవపల్లి హెడ్ వాటర్‌వర్క్ పంపుహౌస్ మరమ్మతుల నిమిత్తం యలమంచిలి మున్సిపాలిటీలో వార్డు నెం.04 నుంచి19, 24వార్డులకు పాతవీధి, తులసీనగర్ , ఒరుగంటివారి వీధి, రంగావారివీధి , ఉల్కపేట, ఎస్సీ కాలనీ, కాకివాని వీధి, కోర్టుపేట, ధర్మవరం , కొత్తపేట , మిలట్రీకాలనీ, గాంధీనగర్ , నెహ్రూ నగర్, ఫైర్ ఆఫీస్ కాలనీ, ఏఎస్ఆర్ కాలనీ, రాం నగర్, ఎన్‌టీఆర్ కాలనీలకు నీటి సరఫరా అంతరాయం ఏర్పడనుందని, పైన తెలిపిన వార్డులకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయబడుతుందని ఆయన తెలిపారు.

ప్రశాంతంగా పర్యావరణ విద్య పరీక్ష



యలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

యలమంచిలి రూరల్ : ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో నిర్వహించిన పర్యావరణ విద్య పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఈ ప్రాధాన్యతా పరీక్షలో తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాల్సి ఉంది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు గీతాంజలి, ఉషోదయ, వాగ్దేవి, ఎస్‌కెఎమ్ఎల్, పీఎస్‌వి, కొక్కిరాపల్లి అంబేడ్కర్ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించిన పరీక్షకు 98 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్టు సంబంధిత కళాశాలల పర్యవేక్షకులు తెలిపారు. అంతకుముందు ఉదయం కళాశాలల లాగిన్లకు వచ్చిన ప్రశ్నపత్రాన్ని ప్రిన్సిపాళ్లు డౌన్‌లోడ్ చేసి, ప్రింట్లను విద్యార్థులకు ఇచ్చారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి చేసి విద్యార్థులకు వచ్చిన మార్కులను జ్ఞానభూమి పోర్టల్‌లో కళాశాల లాగిన్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను పూర్తి చేశారు.

నాగవరంలో ఘనంగా వైఎస్సార్ తీర్థం



మహానేత రాజన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దాసరి



మహిళల కోలాటం

మునగపాక : మండలంలోని నాగవరంలో మహానేత డాక్టర్ వై.ఎస్ రాజశేఖరరెడ్డి తీర్థం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. ఏటా మాఘ పౌర్ణమి సందర్భంగా కొత్త నాగవరంలో వైఎస్సార్ తీర్థం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.ఈ ఏడాది కూడా వేడుకలను వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దాసరి అప్పారావు ఆధ్వర్యంలో తీర్థం నిర్వహించారు. ముందుగా రాజన్న విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి రాజశేఖరరెడ్డి పెద్దపీట వేశారన్నారు. రాజశేఖరరెడ్డి ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు గెంజి రమణ,గనిశెట్టి వెంకట్ పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు పునర్నిర్మాణ పనుల ప్రారంభం



రోడ్డు నిర్మాణానికి చదును చేసిన మేదరవీధి- కనక మహాలక్ష్మి రహదారి

కశింకోట : కశింకోటలోని మేదరవీధి నుంచి కనక మహాలక్ష్మి వీధి వైపు సిమెంట్ రోడ్డు పునర్నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సిమెంట్ రోడ్ల నిర్మాణానికి సమకూర్చిన రూ.50 లక్షల నిధు ల్లో భాగంగా ఈ రోడ్డు రెండు వైపులా విస్తరించి నిర్మించడానికి చర్యలు చేపట్టారు. ఈ మేర కు రోడ్డు పక్క చెట్లు, ఆక్రమణలు తొలగించి చదును చేస్తున్నారు. అనంతరం సిమెంట్ కాంక్రీట్‌తో సిమెంట్ రోడ్డు వేయనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు తెలిపారు.

కన్యకాపరమేశ్వరికి విశేష పూజలు



కన్యకాపరమేశ్వరి మూలవిరాట్‌కు పంచామృతాల అభిషేకం



ఆలయ మండపంలో లక్ష్మీ గణపతి హోమం

అనకాపల్లి : స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయం శుక్రవారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అమ్మవారి ఆలయం 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తర్వాత ప్రవేశించిన మాఘపౌర్ణమి సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, నవకలశ స్నపనం, లక్ష్మీగణపతి హోమం, నీరాజ మంత్రపుష్పాలు అత్యంత వైభవంగా జరిగాయి. గోశాలలో గోపూజ, తెల్లవారు జామున భక్తుల నగరసంకీర్తనతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ గ్రంధి శేషుకుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రాంబిల్లి తీరంలో మాఘ పౌర్ణమి జాతర

రాంబిల్లి: రాంబిల్లి సాగర తీరం వద్ద మాఘ పౌర్ణమి జాతర ఉత్సవాలు శుక్రవారం రాత్రి ప్రారంభమయ్యాయి. బుర్రకథ ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి దాటాక సముద్ర పుణ్యస్నానాలు ప్రారంభమయ్యాయి. శనివారం పలు ప్రాంతాల నుంచి వేలాది మంది తరలివచ్చి ఇక్కడ పుణ్యస్నానాలు ఆచరించనున్నారు. అలాగే పలు సంఘాల సభ్యులు జాతర సందర్భంగా ప్రసాదాలు పంపిణీ చేయనున్నారు. తీరం వద్ద గజఈతగాళ్లను అందుబాటులో ఉంచారు.

పామాయిల్ తోట ధ్వంసంపై ఫిర్యాదు

మునగపాక : మండలంలోని కాకరాపల్లిలో పామాయిల్ తోట ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ సర్పంచ్ భూసా శ్రీనివాసరెడ్డి పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. వివరాలివి. ఈ నెల 22న రాత్రి రాజుపేటకు చెందిన కాకర పరదేశి పొక్లెయిన్‌తో 1.90 సెంట్లలో తాను సాగు చేస్తున్న పామాయిల్ తోటను ధ్వంసం చేశాడని, దీనిని అడ్డుకోవడానికి వెళ్లిన తన తండ్రిపై కూడా దాడి చేశారని బాధితుడు విలేకరులకు తెలిపారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు పంట ధ్వంసానికి ప్రోత్సహించిన దలాయి పాపారావు, దళాయి వెంకటలక్ష్మి, అప్పలరాజు, కర్రి పైడిరాజులపై కూడా తగు చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు.

ఆధార్ నమోదుపై ఒక్కరోజు వర్క్ షాప్



ఆధార్ సేవలపై అవగాహన కలిగిస్తున్న డీఎల్‌డీవో మంజులవాణి

తుమ్మపాల : గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ నమోదు, మార్పుల సేవలను పూర్తిస్థాయిలో అందించాలని జిల్లా సచివాలయాల అధికారి ఎస్. మంజులవాణి ఆదేశించారు. పట్టణంలో ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం గ్రామ, వార్డు సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు, డాటా ప్రాసెసింగ్ కార్యదర్శులకు ఆధార్ నమోదుపై ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు ఆధార్ మూలమని, దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయాల్లోనే ఆధార్ కేంద్రాలు నెలకొల్పిందన్నారు. జన్మించిన ప్రతి బిడ్డకు ఆధార్ నమోదు చేయాలని, తప్పులుంటే సరి చేయాలని సూచించారు. ప్రజలకు నిజాయతీగా సేవలందించి వారి మన్ననలు పొందాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకు ముందు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆధార్ నమోదు, తప్పులు సరిచేయడంపై సచివాలయం సిబ్బందికి అవగాహన కల్పించారు. సందేహాలను స్టేట్ కోఆర్డినేటర్ వి.సుందరం, సహాయ సంచాలకుడు బి. బాలుప్రసాద్ నివృత్తి చేశారు. నర్సీపట్నం డివిజినల్ అభివృద్ధి అధికారి ఎం.ఉదయశ్రీ, ఎంపీడీవో పీవీవీఎం మోహన్‌కుమార్, జిల్లా అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎం సునీత, జిల్లా ఆధార్ కోఆర్డినేటర్ వి.వి.ఆర్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నూకాంబిక అమ్మవారి సన్నిధిలో భారతీస్వామి



నూకాంబిక అమ్మవారి ఆలయంలో శ్రీ నిత్యవిద్యానంద భారతీస్వామి

అనకాపల్లి : ఆదిపరాశక్తి ధ్యానంలో కనిపించి తనకు ఆలయం నిర్మించమని అడిగిందని శ్రీ నిత్య విద్యానంద భారతీ స్వామి తెలిపారు. స్థానిక నూకాంబిక అమ్మవారిని ఆయన శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పరాశక్తి ఆలయ నిర్మాణం చేపట్టే ప్రయత్నంలో పలు దేవాలయాలను పాదయాత్ర ద్వారా సందర్శిస్తున్నట్లు చెప్పారు. నూకాంబిక ఆలయ దర్శనంతో మంచి అనుభూతి కలిగిందన్నారు. ఇక్కడ అమ్మ వారి ఆలయం సుందరంగా నిర్మాణం కావడం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. అంతకు ముందు ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈవో బండా రు ప్రసాద్ భారతీస్వామిని అమ్మవారి చిత్రపటంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నేడు సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన



సీతారాముల విగ్రహాలకు పూజలు చేస్తున్న భక్తులు

మాకవరపాలెం: మండలంలోని తామరంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శనివారం సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించను న్నామని కమిటీ సభ్యులు తెలిపారు.